క్లుప్తంగా

నేడు గడపగడపకు మన ప్రభుత్వం

ఏర్పేడు: మండలంలోని గుండ్లకండ్రిగ పంచాయతీలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, ఎంపీడీఓ గిడ్డయ్య గురువారం సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. గుండ్లకండ్రిగ, ఎస్టీ, ఎస్సీ కాలనీల్లో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి హాజరుకానున్నట్లు వివరించారు. అన్ని శాఖల అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని వెల్లడించారు.

ఎంపీడీఓగా హరిబాబుకు అదనపు బాధ్యతలు


బాధ్యతలు చేపట్టిన హరిబాబు

రేణిగుంట: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఏఓ హరిబాబుకు ఎంపీడీఓగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జెడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు. రేణిగుంటలో గతంలో ఆదిశేషారెడ్డి ఎంపీడీవోగా పని చేస్తూ బదిలీ అయ్యాక, హరిబాబుకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

పందులకు వ్యాక్సినేషన్


జీపాళెంలో పందులకు వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది

రేణిగుంట: మండలంలో వింతవ్యాధితో పందులు మృత్యువాత పడుతుండడంతో గురువారం ఎంపీడీవో హరిబాబు పర్యవేక్షణలో పందులకు వ్యాక్సినేషన్ వేయించారు. పశుసంవర్ధక అధికారి రెడ్డెప్ప జీపాళెం లేఅవుట్‌లో ఉన్న పందులను పట్టుకుని వ్యాక్సిన్ వేశారు. పందులు మృత్యువాత పడకుండా ఈ వ్యాక్సినేషన్ ద్వారా నిరోధించవచ్చని పశుసంవర్ధక శాఖ వైద్యులు వెల్లడించారు.

రైల్వే కార్మికులకు తీవ్ర అన్యాయం


మాట్లాడుతున్న రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ శంకర్రావు

రేణిగుంట: మోడీ నిరంకుశ పాలనలో రైల్వే కార్మికులకు తీవ్ర అన్యాయం చేసినట్లు సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ శంకర్రావు అన్నారు. రేణిగుంట సీఆర్ఎస్‌కు గురువారం సాయంత్రం చేరుకున్న ఆయనకు యూనియన్ నాయకులు స్వాగతం పలికి తమ సమస్యలను విన్నవించుకున్నారు. అనంతరం సీఆర్ఎస్ మెయిన్ గేటు వద్దకు చేరుకుని మొక్క నాటి బహిరంగ సభలో పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఆయన ఎండగట్టారు. యూనియన్ నాయకులు సుదర్శన్‌రాజు, సురేంద్రరెడ్డి, బాబు, ప్రసాద్, సదాశివరెడ్డి, ఉదయ్‌రాయ్ తదితరులు పాల్గొన్నారు.

విధుల బహిష్కరణ

శ్రీకాళహస్తి: పట్టణంలో గురువారం న్యాయవాదులు విధులను బహిష్కరించారు. రాష్ట్రంలోని రాజమండ్రి న్యాయవాదుల సంఘానికి చెందిన న్యాయవాది సుభాష్‌పై పోలీసులు జరిపిన దౌర్జన్య కాండకు, ఢిల్లీలో వీరేంద్రకుమార్ అనే న్యాయవాది దారుణ హత్యకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదుల ఐక్యవేదిక పిలుపు మేరకు గురువారం కోర్టు విధులు బహిష్కరించినట్లు న్యాయవాదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

నంది కొమ్ముల నడుమ పున్నమి వెన్నెల



పిచ్చాటూరు : నాగలాపురం మండలం, సురుటపల్లిలో గురువారం పున్నమి చంద్రుడు శ్రీ పల్లికొండేశ్వరస్వామి ఆలయం ఎదుట ఉన్న నందీశ్వరుని కొమ్ముల నడుమ దేదీప్యమానంగా వెలుగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ అద్భుత దృశ్యాన్ని పలువురు సెల్‌ఫోన్లలో బంధిస్తూ, సెల్ఫీలు దిగుతూ సందడి చేయడం కనిపించింది.

బీజేపీ ఆవిర్భావ వేడుకలు

బుచ్చినాయుడుకండ్రిగ : మండలకేంద్రంలో గురువారం 44వ బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల బీజేపీ అధ్యక్షుడు హరిబాబురెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు.

గ్రామీణుల కోసమే ఫ్యామిలీ డాక్టర్



తొట్టంబేడు: బసవయ్యపాళెంలో 104 వాహనాన్ని ప్రారంభిస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి, పిచ్చాటూరు: ఫ్యామిలీ డాక్టర్ సేవలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

- నియోజకవర్గవ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్ సేవలు ప్రారంభం
- ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యుల సూచన

పిచ్చాటూరు: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారులు డాక్టర్ గాయత్రి, డాక్టర్ నాగరాజు తెలిపారు. గురువారం మండల కేంద్రాలు పిచ్చాటూరు, నాగలాపురంలో ఫ్యామిలీ డాక్టర్ సేవలను అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. పిచ్చాటూరులోని వెంగళత్తూరులో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో వైద్యాధికారి గాయత్రి మాట్లాడుతూ ఈ పథకం ద్వారా జనరల్ అవుట్ పేషెంట్ సేవలు, బీపీ, షుగర్ ఊబకాయం వంటి దీర్ఘకాల జబ్బులకు ఫాలో అప్ చికిత్స అందిస్తామన్నారు. గర్భిణులకు యాంటినేటర్ పరీక్షలు, బాలింతలకు పోస్ట్‌నేటర్ చెకప్‌లతో పాటు పిల్లల్లో పుట్టుకతో వచ్చిన సమస్యలు, ప్రసవానంతరం సమస్యలను గుర్తించి వైద్యసేవలు అందిస్తామన్నారు. ఈ ఫ్యామిలీ డాక్టర్ పథకం ద్వారా 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు 105 రకాల మందులను వైద్యులు, సిబ్బంది పంపిణీ చేస్తారన్నారు. డబ్బున్న వాళ్లకే కాకుండా గ్రామీణ పేద ప్రజలకు ఫ్యామిలీ డాక్టర్ సదుపాయం కల్పించాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఆమె వివరించారు. అనంతరం వెంగళత్తూరులో రోగులకు మధ్యాహ్నం వరకు వైద్యపరీక్షలు నిర్వహించి తరువాత సాయంత్రం వరకు దీర్ఘకాలిక రోగులను సందర్శించి మందులు పంపిణీ చేశారు. పీహెచ్‌సీ రెండో వైద్యాధికారి డాక్టర్ హమీద్ ముడియూరు సచివాలయాన్ని సందర్శించి


ఏర్పేడు: ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రారంభిస్తున్న సర్పంచ్ డీజే గ్లోరీ ఉష

ఫ్యామిలీ డాక్టర్ వైద్యసేవలను ప్రారంభించారు. నాగలాపురంలో పీహెచ్‌సీలో వైద్యులు వైద్యాధికారి నాగరాజు ఆధ్వర్యంలో, ప్రజాప్రతినిధులు ఫ్యామిలీ డాక్టర్ సేవలను ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దారు మధుసూదన్‌రావు, ఎంపీడీఓ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, సర్పంచ్ అన్నాదురై, ఎంపీటీసీ సభ్యులు బేబి, నాయకులు కిరణ్‌కుమార్, శ్యామ్, సీహెచ్‌ఓ శివయ్య, వేణుగోపాల్, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఇంటింటికీ వైద్యం

తొట్టంబేడు(శ్రీకాళహస్తి రూరల్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల్లో ఇంటింటికీ వైద్యం అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. మండలంలోని బసవయ్య పాళెంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ సేవల అంబులెన్స్‌ను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ పేరుతో దేశంలో గొప్ప మార్పునకు జగనన్న శ్రీకారం చుట్టారని చెప్పారు. 104 అంబులెన్స్ ప్రారంభించి గ్రామ గ్రామాల్లో ఇంటింటికీ వైద్యం అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సేవలను గ్రామంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలు తమకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా వెంటనే 104కి కాల్ చేస్తే వాహనంలో వైద్య సిబ్బంది ఇంటి వద్దకు చేరుకొని సేవలు అందిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం వాసుదేవ్ నాయుడు, జెడ్పీటీసీ అర్చనాదేవి, మునిరత్నం, సర్పంచ్ శంకర్, ఎంపీటీసీ పద్మమ్మ, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సుధారాణి, ఎంపీడీవో తరుణాక్షిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మర్రిమందలో..

ఏర్పేడు: మండలంలోని మర్రిమందలో గురువారం సర్పంచ్ డీజే గ్లోరీ ఉష ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు ప్రారంభమయ్యాయి. గ్రామంలోని సుమారు 140 మంది రోగులకు బీపీ, షుగర్, రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా నాయకుడు సుధీర్‌కుమార్, నాయకులు ధనుంజయరెడ్డి, హేమాద్రి, వసంతమ్మ, జ్ఞానమ్మ, డాక్టర్ అభిజ్ఞ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కాటూరు గ్రామ సచివాలయ ఆవరణలోని వైఎస్సార్ క్లినిక్‌లో గురువారం ఫ్యామిలీ డాక్టరు విధానాన్ని ఎంపీడీఓ త్రివిక్రమ్‌రావు, వైద్యాధికారి మాధవి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రవి, హెల్త్ సూపర్‌వైజర్ సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడు: నియోజకవర్గ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో 104 వాహనాన్ని జెండా ఊపి మండల కన్వీనర్ కే.సుశీల్ కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ విజయలక్ష్మి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

నేటి నుంచి 'జగనన్నే మా భవిష్యత్'


సత్యవేడు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మండల కన్వీనర్ సుశీల్‌కుమార్ రెడ్డి


నారాయణవనంలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

సత్యవేడు: 'జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం పోస్టర్‌ను మండల కన్వీనర్ కే. సుశీల్‌కుమార్ రెడ్డి గురువారం సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం మూడు రోడ్ల కూడలిలోని వైఎస్సార్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆధ్వర్యంలో సత్యవేడులో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని 4 సచివాలయాల పరిధిలో ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని నిష్పక్షపాతంగా నిర్వహించాలని, అందుకోసం గృహసారథులు, ముగ్గురు గ్రామ సచివాలయ కన్వీనర్లు, మండల కన్వీనర్‌ను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ బి.సోమశేఖర్, మాస్టర్ స్కూల్ చైర్మన్, నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఏ.రవిరెడ్డి, కన్వీనర్లు ఎంపీ రవి, పునిత్‌కుమార్, శ్రీరాములు రెడ్డి, పరంధామ, రమణ, కమల్, ఇస్మాయిల్, సన్యాసయ్య, ఈశ్వరయ్య, కృష్ణయ్య, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

పిచ్చాటూరు: మండలవ్యాప్తంగా 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం శుక్రవారం నుంచి ప్రారంభం అవుతుందని, యువత చురుగ్గా పాల్గొనాలని జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన పిచ్చాటూరులోని ఓ ప్రైవేటు స్కూల్‌లో యువకులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ యువత జగనన్నకు అండగా నిలిచి 2024లో వన్స్‌మోర్ కొట్టేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఇచ్చిన మాట మేరకు క్రికెట్ కిట్‌కు రూ.30 వేలు నగదును నీరువాయి యువకులకు అందించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి జేబీఆర్ మునిరత్నానికి గజమాల వేసి సుమన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నారాయణవనంలో..

నారాయణవనం: మండలంలోని సముదాయం, అరణ్యకండ్రిగ, నారాయణవనం–2, 3 సచివాలయాల పరిధిలో గృహసారథులకు, సచివాలయ కన్వీనర్లకు అవగాహన సమావేశాలను నిర్వహించారు. జేసీఎస్ మండల కన్వీనర్ కోనేటి బాబు అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు కోనేటి సుమన్‌కుమార్, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు సుదర్శనరెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమాల్లో డీసీసీబీ డైరెక్టర్ ఊరప్ప, సర్పంచ్‌లు సుబ్రమణ్యంరెడ్డి, ధర్మలింగం, రత్న, ఎంపీటీసీ సభ్యులు రవి, పొన్నుస్వామి, చెంచమ్మ, నాయకులు చిన్నదొరై, శంకరయ్య, మోహన్, నాదమునిరెడ్డి, మొహిద్దీన్, సౌరకాయలు, మురళి, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ: వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మండల కన్వీనరు ఆరణి విద్యానాథరెడ్డి పిలుపునిచారు. గురువారం ఆయన ఆర్.అనంతాపురం గ్రామ సచివాలయ పరిధిలోని జీఎన్‌కండ్రిగ, పెద్దపాలేడు, ఆర్.అనంతాపురం, చిన్నయగుంట గ్రామపంచాయతీల్లోని గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సురుటుపల్లి దేవస్థానం బోర్డు సభ్యులు అజయ్‌కుమార్ రెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, ఇమామ్‌బాషా, చెంగయ్య, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

వరదయ్యపాళెం: ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం నుంచి చేపట్టనున్న జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల జేసీఎస్ కన్వీనరు చిన్నా పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని గ్రామ సచివాలయ కన్వీనర్లతో వరదయ్యపాళెంలో ప్రత్యేక సమావేశం అయ్యారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


చెల్లూరులో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

ఏర్పేడు: ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నట్లు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని చెల్లూరు పంచాయతీ పరిధి చెల్లూరు, ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో గురువారం సాయంత్రం 5.30 నుంచి రాత్రి 9 గంటల వరకు ఎమ్మెల్యే గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లోని 320 కుటుంబాలను కలిశారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు. చెల్లూరు, ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు, మురుగునీటి కాల్వల నిర్మాణాలు, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి నివేదించారు. సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాలుగేళ్లలో ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. శ్రీకాళహస్తి సీడీపీఓ శాంతిదుర్గ ఆధ్వర్యంలో గర్భవతులకు సీమంతాలు, వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు ఎమ్మెల్యే చేతుల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, జెడ్పీటీసీ తిరుమలయ్య, ఎంపీపీ గీత, సర్పంచ్‌లు జ్ఞానప్రసూన, జయముని, వైస్ ఎంపీపీలు జనార్దన్‌రెడ్డి, శ్రీనివాసులు, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గురవారెడ్డి, ఉపాధ్యక్షుడు రాజారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఏపీ హైకోర్టు సీజేకు సాదర స్వాగతం


విమానాశ్రయంలో జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా

రేణిగుంట: ఏపీ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాకు గురువారం రేణిగుంట విమానాశ్రయంలో సాదర స్వాగతం లభించింది. జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆయన గురువారం రాత్రి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు విమానాశ్రయంలో కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జేసీ బాలాజీ, చిత్తూరు ఎస్పీ రిశాంత్ రెడ్డి, తిరుపతి అడిషనల్ ఎస్పీ కులశేఖర్, తిరుపతి మూడవ అదనపు జిల్లా జడ్జి జస్టిస్ వీర్రాజు, ఐదవ ఏడీఎం కోర్టు న్యాయమూర్తి, సరిత, శ్రీకాళహస్తి ఆర్డీఓ రామారావు, ప్రోటోకల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్‌నాయుడు, తిరుపతి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దినకర్ తదితరులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.

మేధో గురుదక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు



దక్షిణామూర్తికి అభిషేకాలు చేస్తున్న అర్చకులు, విశేషాలంకారంలో గురుదక్షిణామూర్తి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మేధో గురుదక్షిణామూర్తికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా కలశ ప్రతిష్ట చేసి వినాయక పూజ, కలశ పూజ, పలు వైదిక క్రతువులను వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి పాలు, పెరుగు, పంచామృతం, చందనం, నారికేళ జలాలతో అభిషేకం నిర్వహించారు. సుగంధ పుష్పాలతో అలంకరించి స్వర్ణాభరణాలు ధరింపజేశారు. ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. పర్వత హారతి, చక్ర హారతి, కుంభ హారతి, మహామంగళ హారతులు ఇచ్చారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ముత్యాలమ్మ జాతర


ముత్యాలమ్మ ముగ్గు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో మంగళవారం ఆరంభమైన జాతర గురువారం వైభవంగా ముగిసింది. ఈ జాతరను పురస్కరించుకుని ముత్యాలమ్మ గుడివీధిలో పండుగ వాతావరణం నెలకొంది. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తారు. వారికి ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉదయం ముత్యాలమ్మ గంగపెట్టెను, రాత్రి 8 గంటల సమయంలో అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, ఈవో సాగర్‌బాబు, పాలకమండలి సభ్యులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం


అంజిమేడులో విశేషాలంకరణలో సీతారాములస్వామి

ఏర్పేడు: మండలంలోని పలు గ్రామాల్లో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. అంజిమేడు, ఇసుకతాగేలి, ఏర్పేడు పాపానాయుడుపేట, బండారుపల్లి, ఎండీపుత్తూరు, మర్రిమంద తదితర గ్రామాల్లో 7వ రోజు స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు పసుపు, కుంకుమ, పసుపుదారాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

'మా నమ్మకం నువ్వే జగన్' పోస్టర్ ఆవిష్కరణ



స్టిక్కర్లను, పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, నాగోలు శ్రీనివాసులురెడ్డి

రేణిగుంట: నియోజకవర్గంలో నేటి నుంచి నిర్వహించనున్న 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. రేణిగుంట పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం పట్టణంలోని ఐదు సచివాలయాల పరిధిలోని సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, వార్డు సభ్యులతో సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి హాజరై శుక్రవారం నుంచి ఈనెల 14వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. గడప గడపకూ వెళ్లి జగనన్న పాలనలో అందుకున్న లబ్ధిని వారికి తెలియజేసి 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్‌ను వారి ఇంటికి అతికించాలని కోరారు. జగనన్న సచివాలయ మండల కన్వీనర్ గంగారి రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని గడప గడపకు వెళ్లి సంక్షేమ ఫలాలను వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్ నగేషం, తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు రసూల్, జువ్వల దయాకర్‌రెడ్డి, యోగేశ్వరరెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి మా నమ్మకం నువ్వే జగన్

శ్రీకాళహస్తి రూరల్: మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయ వంతం చేద్దామని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు నాగోలు శ్రీనివాసులురెడ్డి తెలిపారు. మండలంలోని మేలచ్చూరు, యార్లపూడి, కలవగుంట, ఇనగలూరు, పోలి, ఎంపేడు, వాగవేడు సచివాలయాల పరిధిలోని సచివాలయం కన్వీనర్లు, గృహసారథులతో గురువారం సమావేశం నిర్వహించి కార్యక్రమ సామగ్రిని అందజేశారు. ఆయన మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కాపు గున్నేరి గ్రామంలో శుక్రవారం ప్రారంభించనున్నట్లు చెప్పారు. దీనికి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ మండల సీనియర్ నాయకులు రంగినేని చెంచయ్యనాయుడు, ఊటా రమేష్‌యాదవ్, చంద్ర రఘునాయుడు, వెంపల్ల సురేంద్రయాదవ్, చెలికం నాగరాజురెడ్డి, ఉబ్బర మనోహర్, ఉప్పరపల్లి రాఘవరెడ్డి, రాముడ్డి, లాలాపేట మల్లిఖార్జున్‌మొదలియార్, నరసింహారెడ్డి, శశిరాయల్, నాగేశ్వరావునాయుడు, పోలి గుణ, శంకర్‌యాదవ్, వెంకటరత్నంయాదవ్, పాపయ్య, హనుమంతు, జయప్రకాష్, కోటీశ్వరావు, వెంగయ్యాయాదవ్, ప్రసాద్‌యాదవ్, పాపయ్యాయాదవ్ పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎంను చేసుకుందాం


పిచ్చాటూరు: కీళపూడిలో వలంటీర్లు, గృహ సారథులకు అవగాహన కల్పిస్తున్న ఏఎంసీ చైర్మన్ సునంద

పిచ్చాటూరు: మండలంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం గురువారం కీళపూడి సచివాలయ పరిధిలో పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ సునంద వలంటీర్లకు, గృహసారథులకు, సచివాలయ కన్వీనర్లకు కార్యక్రమ విధి విధానాలపై వివరించారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ కీలకంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, సచివాలయ మండల కన్వీనర్ తొప్పయ్య, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజేంద్ర, నాయకులు పాలపద్మనాభం, రమేష్ రాజు, కిరణ్‌కుమార్, చలపతిరాజు, మోహన్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పొద్దు తిరుగుడు పంట పరిశీలన


పిచ్చాటూరు: తులసిక్రిష్ణాపురంలో పొద్దుతిరుగుడు పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు


తులసిక్రిష్ణాపురంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఏడీ రమేష్ రెడ్డి

పిచ్చాటూరు: మండలంలోని తులసిక్రిష్ణాపురంలో పొద్దు తిరుగుడు పంట దిగుబడిపై వ్యవసాయ శాఖ అధికారులు, కేవీకే శాస్త్రవేత్తలు గురువారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ ప్రాంతంలో రైతులు ఎన్‌డీఎస్‌హెచ్ 1012 రకం పంట సాగు చేశారు. డిసెంబర్‌లో పంట వేయగా, అప్పుడు పరిశీలించిన శాస్త్రవేత్తలు మళ్లీ ఇప్పుడు పంట కోతకు వచ్చే సమయంలో పరిశీలనకు వచ్చారు. ఈ సందర్భంగా ఏడీ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్‌డీఎస్‌హెచ్ 1012 రకం సాగుతో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. రైతులు పంట సాగు చేసే సమయంలో తీసుకున్న జాగ్రత్తల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు పంటను క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. కార్యక్రమంలో ఏఓ సంజీవరెడ్డి, కేవీకే శాస్త్రవేత్తలు శ్రీనివాసులు, దివ్య, వ్యవసాయ సహాయకులు గజలక్ష్మి, ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.